www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
11 నవంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక



3

## కంటి ముందు అభ్యర్థి ఇంటి ముందు అభివృద్ధి

- కారు గుర్తుకే ఓటు వేయాలే అన్న,అక్క,చెల్లెమ్మ
- ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ హారతులతో అపూర్వ స్వాగతం పలికిన మహిళలు
- అడుగడుగునా జన నీరాజనం పూల వర్షం
- మంచి పనులెన్నో చేసాం ఆశీర్వదించండి



## ఉచిత విద్య, వైద్యం అందిస్తాం

సరూర్నగర్ డివిజన్ కొత్తపేట పీవీటీ మార్కెట్ లో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

2



## కెసిఆర్ కుటుంబం రాష్ట్రంను దోపిడీ చేసింది

- హామీలను నిలబెట్టుకోలేని మల్లారెడ్డి
- ఎంపీగా నువ్వు ఉన్నప్పుడు ఏం అభివృద్ధి చేశావు

5



## ప్రజల ప్రాణాలతో నకిలీ డాక్టర్ చెలగాటం

- నిందితుడు ఫేక్ సర్టిఫికెట్స్ తో పలువురికి వైద్యం
- డయాబెటిక్, ఫిజిషియన్, పీడియాట్రిషన్ వైద్యునిగా అవతారమెత్తిన సుకుమార్

4




# ప్రజలు కాంగ్రెస్ పాలన కోరుతున్నారు

## నేను నిఖార్సైన కాంగ్రెస్ కార్యకర్తను

- బీ-ఫామ్ తనకు లభించడమే నిదర్శనం
- ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్నా
- ప్రజలపై నమ్మకం ఉంది.. ఆశీర్వదించి గెలిపిస్తారు
- కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్
- నామినేషన్ దాఖలు చేసిన కాట

**పటాన్ చెరు-విశాలభారతి**

ప్రజలు కాంగ్రెస్ పాలన కోరుకుంటున్నారని, ఎన్నికల్లో ఘన విజయం సాధించడం ఖాయమని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం కాట శ్రీనివాస్ గౌడ్ నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. వేలాది మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కే.ఎస్.జీ యువసేన సభ్యులు, అభిమానులతో కలిసి కాట శ్రీనివాస్ గౌడ్ అశోక్ నగర్ లోని తన నివాసము నుండి పటాన్ చెరు వరకు భారీ ర్యాలీగా తరలివచ్చారు. పటాన్ చెరు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ పత్రాలు, బీఫామ్ అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి 80 ఓట్లు సాధించి ఓటమి చెందినట్లు తెలిపారు. అప్పటి నుండి నియోజకవర్గం ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పోరాడుతున్నట్టు చెప్పారు. పార్టీ కష్టకాలంలో ఉన్నా.. నిరంతరం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడినట్ల తెలిపారు. ఇటీవల జరిగిన పరిణామాలతో కొంత ఆలస్యం జరిగిన నికార్సైన కాంగ్రెస్ కార్యకర్త అయిన తనకు పార్టీ బీఫామ్ అందజేసిందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని, తనకు ప్రజలపై పూర్తి నమ్మకం ఉందని, కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశీస్సులు, దీవెనలతో జరగబోయే ఎన్నికల్లో తాను ఘన విజయం సాధించడం ఖాయమని కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.



2

## కాషాయమయమైన ఎల్బీనగర్

- అట్టహాసంగా బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి నామినేషన్
- ఈ గడ్డమీదే పుట్టిన నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి
- 16 ఏండ్లుగా నియోజకవర్గంలోని ప్రతీ గడప తట్టాను.




## బీఎస్పీ అభ్యర్థిగా నీలం మధు నామినేషన్

- చిట్కుల్ నుండి పటాన్ చెరు వరకు భారీ ర్యాలీ
- భారీ సంఖ్యలో హాజరైన అభిమానులు, అనుచరులు
- చిట్కుల్ నుండి పటాన్ చెరు వరకు భారీ ర్యాలీ






# కాషాయమయమైన ఎల్బీనగర్

- అట్టహాసంగా బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి నామినేషన్
- ఈ గడ్డమీదే పుట్టిన నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి
- 16 ఏండ్లుగా నియోజకవర్గంలోని ప్రతీ గడప తట్టాను..
- వలసొచ్చిన నేతలను పొలిమేరల వరకు తరమండి
- ఎల్బీనగర్ ప్రజలకు సామ రంగారెడ్డి పిలుపు

**హయత్‌నగర్, విశాల భారతి:** ఎల్బీనగర్ కాషాయమయంగా మారింది. భారీ జన సంద్రంతో ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి నామినేషన్ వేశారు. నామినేషన్ కు ముందు హయత్ నగర్ లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. అనంతరం బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నామినేషన్ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజాసింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. బీజేపీ శ్రేణులు, మిత్ర పక్షం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల తో కలిసి భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. దీంతో నియోజకవర్గం మొత్తం కాషాయపు జెండాలతో జన సంద్రంగా మారింది. ఈసందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ.. గత 16 ఏండ్ల నుంచి నియోజకవర్గంలో ప్రతి గడపని తట్టానని.. ప్రతి సమస్యను తెలుసుకున్నానని ప్రజల శ్రేయస్సు కొరకు నిరంతరం పోరాటం చేసిన తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని వేడుకున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రాంత అభివృద్ధి కోసం గత 16 సంవత్సరాలుగా గల్లీ గల్లీ తిరిగానని తెలిపారు. గత పాలకులు నియోజకవర్గంను దోచుకోవడం తప్ప అభివృద్ధికి నోచుకుంది లేదన్నారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయని పేదలు వివక్షకు గురవుతున్నారని, మార్పు తీసుకురావాలని ఉద్దేశంతో నిరంతరం ప్రజల కోసం పోరాటం చేస్తున్నానని అన్నారు. తన నామినేషన్ కొరకు వేలాది మంది స్వచ్ఛందంగా తరలి రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇక్కడే పుట్టి పెరిగిన తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే నియోజకవర్గం అభివృద్ధిలో మార్పు తీసుకొస్తానని హామీ ఇచ్చారు.




# బీఎస్పీ అభ్యర్థిగా నీలం మధు నామినేషన్

- చిట్కుల్ నుండి పటాన్ చెరు వరకు భారీ ర్యాలీ
- భారీ సంఖ్యలో హాజరైన అభిమానులు, అనుచరులు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నమ్మించి మోసం చేశాయి
- బీఎస్పీ అండగా నిలబడింది.. ఆదరించి గెలిపించండి
- బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

**పటాన్ చెరువిశాలభారతి :** బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తనకు నమ్మించి మోసం చేశాయని బి పటాన్ చెరువు నియోజకవర్గం బిఎస్పి అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఆరోపించారు. బీఎస్పీ పార్టీ పటాన్ చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా శుక్రవారం నీలం మధు నామినేషన్ దాఖలు చేశారు.

అంతకుముందు తనకు మద్దతుగా తరలివచ్చిన అభిమానులు, అనుచరులు, కార్యకర్తలతో చిట్కుల్ లోని తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ఆత్మగౌరవ పోరాటాన్ని అవహేళన చేసేలా ప్రవర్తించాయని విమర్శించారు. సబ్బండ వర్గాల జాతి ప్రయోజనాల ఆత్మ గౌరవమే లక్ష్యంగా తాను ఎమ్మెల్యే బరిలో ఉండాలని నిర్ణయించుకున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్టీలోకి ఆహ్వానించి, స్పష్టమైన టికెట్ హామీతో పార్టీలోకి తీసుకొని మూడవ జాబితాలో అభ్యర్థిత్వాన్ని సైతం ఖరారు చేసిందని తెలిపారు. తన అభ్యర్థిత్వాన్ని నిరాకరిస్తూ మరొక వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ బీఫామ్ జారీ తనకు అవమానించారని అన్నారు. తమ పోరాటాన్ని హేళన చేసిన పార్టీలకు ఓట్ల ద్వారా తగిన బుద్ధి చెబుదామని పిలుపునిచ్చారు. కార్యకర్తలు అందరూ ముక్తకంఠంతో తమ అభిప్రాయం తెలుపడంతో బిఎస్పీ పార్టీ తరపున పోటీ చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు.

అనంతరం భారీ ర్యాలీతో చిట్కుల్ లోని మల్లికార్జున స్వామి దేవాలయం నుంచి పటాన్ చెరు వరకు పాదయాత్రగా బయలుదేరి బీఎస్పీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. కష్ట కాలంలో అండగా నిలబడ్డ బీఎస్పీ పార్టీని ప్రజలు ఆదరించి ఏనుగు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ పారిశ్రామిక రంగానికి నవశకం

- సులభతర వాణిజ్య విధానంతో వేలాదిగా పరిశ్రమల ఏర్పాటు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ మద్దతు

**పటాన్ చెరువిశాలభారతి :** సులభతర వాణిజ్య విధానం ప్రవేశపెట్టి తెలంగాణ పారిశ్రామిక రంగంలో నవ షకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరులో ఏర్పాటు చేసిన తెలంగాణ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మిక రంగం నుండి రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన తాను ఇటు కార్మికులు అటు పరిశ్రమల యజమాన్యాల సమస్యల పై పూర్తి అవగాహన ఉందని తెలిపారు. ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్చెరులో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. టీ ఎస్ ఐ ఐ సి ద్వారా చిన్న తరహా పరిశ్రమ యజమాన్యాలకు స్థలాలు అందించి నూతన పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నావా తెలిపారు. పారిశ్రామిక రంగానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న బిఆర్ఎస్ పార్టీకి అండదండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం తెలంగాణ ఇండస్ట్రియల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ విజయానికి సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్ పూర్ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, పరిశ్రమల సంఘం ప్రతినిధులు గోపాలరావు, ఆనందరెడ్డి, అమరేందర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ఐలా అధ్యక్షులు రమేష్, మాజీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, బసిరెడ్డి చంద్ర శేకర్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.






# ఉచిత విద్య, వైద్యం అందిస్తాం

## సరూర్నగర్ లో బీజేపీ అభ్యర్థి శ్రీరాములు ప్రచారం

**విశాలభారతి, మహేశ్వరం:** సరూర్నగర్ డివిజన్ కొత్తపేట పీవీటీ మార్కెట్ లో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి ఉచిత విద్య, వైద్యం, అభివృద్ధి పనులపై హామీ ఇచ్చారు. అంతకు ముందు డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ నివాసంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆరుట్ల సురేష్, కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, డివిజన్ అధ్యక్షులు సిద్ధూ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, కట్టెల శివ, రవితేజ, పరమేశ్, కార్తీక్, అశోక్ గుప్తా, శ్రీకాంత్, శ్రీధర్, భిక్షపతి పీవీటీ మార్కెట్ మర్చంట్ అధ్యక్షులు ధనుంజయ్, శ్రీనివాస్, సత్యనారాయణ, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీనే గెలిపిద్దాం

- **రిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం**
- **ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం**

**శేరిలింగంపల్లి విశాల భారతి**
మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆర్బీఆర్ టవర్స్, ఎస్ఆర్ ఎస్టేట్స్, వీడియో కాలనీ,ఎఫ్ సీఐ కాలనీ,అమన్ కాలనీ,చిరంజీవి కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ శుక్రవారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ,శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ ని ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కాలనీల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజలనుంచి మంచి స్పందన ఉందని, మళ్లీ గాంధీకే మా మద్దతు అంటూ ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలియజేస్తున్నారన్నారు.గత తొమ్మిదిన్నరేళ్లుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతరం సేవచేసిన నాయకుడు,మన కష్టసుఖాల్లో పాలుపంచుకుని అనునిత్యం మనకు అండగా నిలిచిన నేత గాంధీని మళ్లీ ఆశీర్వదించాలని కార్పొరేటర్ శ్రీకాంత్ కోరారు. నియోజకవర్గంలో అరెకపూడి గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇద్దామన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధినిచూసి ఇతర పార్టీలకు చెందినవారు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో భారీగా వచ్చి చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారంతా పార్టీకోసం కష్టపడి పని చేయాలని,మీకు తాను అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కెసిఆర్" మాటలు నీటి మూటలు

- **బోడుప్పల్ 15వ డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటికి ప్రచారం**
- **తోటకూర వజ్రేష్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం**
- **కొత్త దుర్గమ్మ పాండు గౌడ్,15 డివిజన్ కార్పొరేటర్**




**మేడిపల్లి,విశాలభారతి:** మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ కు రోజు రోజుకు ప్రజల మద్దతు పెరుగుతుంది.బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ రాజలింగం కాలనీ పేస్ టూ లో
స్థానిక కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండు గౌడ్ ఆధ్వర్యంలో మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మి జంగయ్య యాదవ్ స్థానిక నాయకులు ,మహిళలతో తో కలిసి డివిజన్లో ఇంటింటికి పాదయాత్ర నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆరు ఉచిత గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్త దుర్గమ్మ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు ఉచిత గ్యారెంటీ పథకాలను ప్రజలు పూర్తిగా విశ్వసిస్తున్నారని, కెసిఆర్ పరిపాలనపై ప్రజలు విసుకు చెందారని,ఈసారి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని,మేడ్చల్ నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డి,బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పార్కుల కబ్జాలు,అక్రమ వసూళ్లు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని,గడచిన నాలుగేళ్లలో అభివృద్ధి చేయని మంత్రి మల్లారెడ్డికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని,కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల బి ఆర్ ఎస్ నాయకులు వారి అనుచరులు మాత్రమే లబ్ధి పొందారని,అర్హులైన నిరుపేదలకు కేసిఆర్ పథకాలు అందని ద్రాక్షల మిగిలిపోయాయని,ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి అన్ని వర్గాలకు సమన్యాయం చేసే కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ కాలనీ అధ్యక్షుడు కొండలరావు,విష్ణు,చంటి, స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,డివిజన్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.





# కంటి ముందు అభ్యర్థి ఇంటి ముందు అభివృద్ధి

- **కారు గుర్తుకే ఓటు వేయాలే అన్న,అక్క,చెల్లెమ్మ**
- **ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ హారతులతో అపూర్వ స్వాగతం పలికిన మహిళలు**
- **అడుగడుగునా జన నీరాజనం పూల వర్షం**
- **మంచి పనులెన్నో చేసాం ఆశీర్వదించండి**
- **ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గెలిపించండి**
- **ప్రభుత్వ విప్ గాంధీ**

**శేరిలింగంపల్లి విశాల భారతి :**
శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకాపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు, కార్యకర్తలు,ముక్తకంఠంతో మద్దతు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే హ్యాట్రిక్ విజయం ఖాయమని, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరేకాపూడి గాంధీతో కలిసి శంకర్ నగర్ లోని శ్రీ సిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అటునుండి కాలనీలలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్,కేటీఆర్ ల సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో రూ.9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నమని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిదిన్నరరేళ్ల లో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు చెప్పారు. అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని,ఈ విజయాన్ని కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు.
అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు.సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగా ఉందని, రాబోయే ఎన్నికల్లో విజయం తథ్యమని సుస్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, ప్రతిపక్షాల ఊహ కందని విధంగా మెజారిటీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. కేసీఆర్ పేదలు,రైతులు, మహిళల పక్షపాతి అని,ఈ మ్యానిఫెస్టో ప్రజలకు మరింతగా చేరువయ్యేలా ఉందని,సంక్షేమం,అభివృద్ధి సమాన ప్రాధాన్యత ఇవ్వడం జరిగినదన్నారు.కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని, అందరికి సన్న బియ్యం,అసరా పెన్షన్ల పెంపు,దివ్యాంగుల పెన్షన్ పెంపు,రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం మహిళలకు పెద్ద ఉపశమన్నారు.ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి 15 లక్షల పెంపు చేయడం గొప్ప విషయం అని,లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,అర్హులైన పేద మహిళలదరికి ప్రతి నెల రూ.3 వేలు జీవన భృతిని అందించడం గొప్ప విషయమన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమం,అభివృద్ధికి ఏం చేయబోతున్నామని పూర్తి ప్రణాళికను వివరించారు. కేసీఆర్ బీమా పేరుతో కొత్త స్కీమ్ అమలు చేసి ప్రజలందరికీ రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ బీమా,తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం,ఆసరా పింఛన్ కు దశల వారీగా నెలకు రూ.5 వేలకు పెంపు వంటి పలు కీలక హామీలు ప్రకటించిన సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేసారు.దళిత బంధు, రైతు బంధు కొనసాగించడం, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం,మైనార్టీలకు జూ.కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మౌలిక వసతుల కల్పనకై కెసిఆర్ గొప్ప ఆలోచనల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ రంగంలో అతి పెద్ద భవనాలు, అత్యధిక ప్రజానీకం నివాసిస్తున్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైన పరిస్థితుల్లో సీఎం కేసిఆర్ దూరదృష్టితో మంత్రి కేటీఆర్ ప్రణాళికలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ ద్వారా సాఫీగా ప్రయాణాలు సాగె విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ లో భాగంగా తొలి ఫలితం అయిన అయ్యప్ప సొసైటీ అండర్ పాస్ ప్రారంభించడం జరిగినదని తెలిపారు.ఎస్ఆర్డిపి లో భాగంగా 10 పనులకు గాను 9 పనులు పూర్తి అయ్యాయని, మరొకటి పురోగతిలో ఉందని వెల్లడించారు.ప్రత్యామ్నాయ రోడ్లు,ఫ్లై ఓవర్లు,అండర్ బ్రిడ్జిలు కొత్త ప్రతిపాదనలతో బ్రహ్మాండంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోకూడా అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని,ఎక్కడ పనులు ఆపకుండా ఎన్నో స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అధికారులను సమన్వయ పర్చుకుంటూ ఇన్ని రోడ్లు అభివృద్ధి చేశామన్నారు.అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి,మాకు చాలా గౌరవంగా ఉందని చెప్పడానికి ఎంతో సంతోషంగా ఉందన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









# అభివృద్ధికి పట్టం కట్టండి

- విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి :** ఉనికి కోల్పోతున్న కులవృత్తులకు జీవం పోసిన మహోన్నత నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం పాటి గ్రామ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన పటాన్ చెరు నియోజకవర్గ స్థాయి విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ బందు ద్వారా కుల వృత్తులకు నేరుగా లక్ష రూపాయల సహాయం అందిస్తూ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో బీసీలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కార్పోరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్పా నగేష్, మాజీ కార్పొరేటర్లు సపాన దేవ్, శంకర్ యాదవ్, శ్రీధర్ చారి, వడ్ల కాలప్ప చారి, చంద్రశేఖర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి

**శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్**




**శేరిలింగంపల్లి విశాల భారతి :** శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ కి శేరిలింగంపల్లి నియోజకవర్గం లో రోజు రోజుకు ప్రజల నుండి సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ప్రజాయ్ సిటీ,నానకరాంగూడ లో క్రీక్ గేటెడ్ కమ్యూనిటీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల్లో ప్రజలందరు హస్తం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలిపించలని కోరారు.తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణపై చిత్తశుద్ధి ఉన్నది కేవలం కాంగ్రెస్ పార్టీకేనని,రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో నకిలీ డాక్టర్ చెలగాటం

- నిందితుడు ఫేక్ సర్టిఫికెట్స్ తో పలువురికి వైద్యం
- డయాబెటిక్, ఫిజిషియన్, పీడియాట్రిషన్ వైద్యునిగా అవతారమెత్తిన సుకుమార్..
- క్లినిక్ ను సీజ్ చేసిన అదికారులు
- మోసాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.. జిల్లా వైద్య అధికారి రఘునాథ స్వామి.
- నఖిలి వాద్యునితో జిల్లా వైద్య అధికారి,సిబ్బంది.



**మేడిపల్లి,విశాలభారతి:** మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పిర్జాదిగూడ 8 వ డివిజన్ లో గల ఓ నకిలి వైద్యని గుట్టు రట్టు చేసారు జిల్లా వైద్య అధాకారి డాక్టర్ రఘునాథ స్వామి.వివరాలు ఇలా తెలియజెసారు..గత సంవత్సర కాలంగా పిర్జాదిగూడ 8 వ డివిజనలో సుకుమార్ అనే వ్యక్తి ఫేక్ సర్టిఫికేట్లతో చలామని అవుతు ఓమిని క్లీనిక్ లో పలువురికి వైద్యం అందిస్తున్నాడు. తాను డయాబిటాలజిస్ట్ ని అని ఫీజిషియన్ ని అని,చిన్న పిల్లల వైద్యుడిని అంటు పలుర కాలగా అవతారలెత్తి అమాయక ప్రజలను మోసగిస్తున్న వ్యక్తిని స్తానికుల పిర్యదు మేరకు ఎట్టకేలకు జిల్లా వైద్య అధికారి నకిలి వైద్యుని పై విచారణ జరిపించి నిర్ధారించి నిందుతుని క్లీనిక్ ను శుక్రవారం సీజ్ చేసారు.జిల్లా వైద్య అధికారి రావడం గమనించిన నకిలి వైద్యుడు తన షాప్ మూసుకుని లోపలనె ఉండి అధికారులకు తిరుపతిలో ఉన్న వారం రోజులు తరువాత వస్తానని ఫోన్ ద్వారా తెలియజేసాడు, కాని వైద్యుడు లోపలే ఉన్నడని గమనించిన అదికారులు నిందుతుని అధికారుల సమక్షంలో బయటకు తీసుకు వచ్చి క్లీనిక్ ను సీజ్ చెసారు. ఈవిదమైన మోసలకు పాల్పడిన వారిపై పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య అధికారి రఘునాథ స్వామి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ నారాయణ,ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ సౌందర్యలత,డెమో అంజన్న తదితరులు పాల్గోన్నారు.

# బిజెపి అధిష్టానం పై నిరసన

- బిజెపిలో కష్టపడి పని చేసేవారికి తగిన గుర్తింపు లేదు
- పార్టీ పదవులకు రాజీనామా
- బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగిరి సాయిరాం గౌడ్



**శేరిలింగంపల్లి విశాల భారతి:** భారతీయ జనతా పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకత్వంపై ఆ పార్టీ ముఖ్య నాయకులు,పార్టీ శ్రేణులు,రోజు రోజుకు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వంపై రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం ఎన్నో పోరాటాలు చేసి కేసులకు కూడా భయపడకుండా పనిచేస్తే తగిన గుర్తింపు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తు తమ నిరసనను తెలియజేస్తున్నారు. తాజాగా శేరిలింగంపల్లి నియోజకవర్గం బీజేవైఎం సీనియర్ నాయకుడు రాగిరి సాయిరాం గౌడ్ తన ఆవేదన వ్యక్తం చేస్తూ పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్టు పత్రిక ప్రకటనలో వెల్లడించారు.ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్త ఎన్నికల అభ్యర్థుల ప్రకటనలో బీజేవైఎం నాయకులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.బిజెపి పార్టీ కోసం అనుక్షణం ఒక సైనికుడిలా కష్టపడి పని చేస్తే తమకు కనీస గుర్తింపు ఇవ్వకుండా పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన అన్నారు.రాష్ట్ర ఎన్నికలలో బీజేవైఎం నాయకులకు టికెట్లు కేటాయించాలని వాళ్ళు మార్లు విన్నవించిన బిజెపి అగ్రనాయకత్వం నాయకత్వం దాటవేసే ధోరణి అవలంబించిందని, కనీసం బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుదు భాను ప్రకాష్ మల్కాజ్గిరి ఎమ్మెల్యే టికెట్ అడిగినా ఇవ్వకుండా మొండి చేయి చూపించారన్నారు.దానికి నిరసనగా తాను బీజేవైఎం కార్యవర్గ సభ్యుడిగా,సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి పదవులకు రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు.




# నామినేషన్ దాఖలు చేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**విశాలభారతి,ఇబ్రహీంపట్నం:** మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఎంపీ రంజిత్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ అనిత రెడ్డి ,మీర్ పేట్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్ ,మైనార్టీ నాయకులు అబూ బఖర్ లతో కలిసి నామినేషన్ పాత్రలను రిటర్నింగ్ అధికారి సూరజ్ కుమార్ కు ఆమె సమర్పించారు. నామినేషన్ కు ముందు చిలుకూరు శ్రీ బాలాజీ దేవాలయంలో,ఆర మైసమ్మ దేవాలయం, మహేశ్వరం శ్రీ రాజరాజేశ్వరి ఆలయం,కర్మాన్ ఘాట్ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్ వల్లనే సంక్షేమ పథకాలు పొందినం..

**తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి.**



హైదరాబాద్,విశాల భారతి: బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ వల్లనే సంక్షేమ పథకాలు సంచార జాతులకు అందాయని తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి అన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ ను సంచార జాతుల ప్రతినిధులతో కలిసి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు ప్రచారం నిర్వహించి గంగుల కమలాకర్ను గెలిపించాలని ప్రజలు ఓటర్లను కోరారు. అనంతరం నరహరి మాట్లాడుతూ సంచార జాతులను గుర్తించి ఏకతాటిపైకి తీసుకొచ్చి వారిని అభివృద్ధి బాటలో నడిపించిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కుతుందన్నారు. సంచార జాతులకు డబల్ బెడ్ రూమ్, బీసీ బందు పథకం, అర్హులైన అందరికీ పెన్షన్, కళ్యాణ లక్ష్మి, ఇతర సంక్షేమ పథకాలను అందించారని కొనియాడారు. అనునిత్యం సంచార జాతుల గురించి పట్టించుకునే గంగుల కమలాకర్ నాయకత్వాన్ని బలపరచాలని జరగబోయే ఎన్నికల్లో ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సంచార జాతి కుటుంబాలకు వివరించి చెప్పడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ప్రచారం ముగిసే వరకు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో తిరుగుతూ మద్దతు కూడా కడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య నాగరాజు, హగులూరు శీను, జంగం సిద్దేశ్వర్, అఖిల్, రాయమల్లు, ఆవుల తిరుపతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మరింత అభివృద్ధి కోసం అవకాశం ఇవ్వండి

**బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మారావు గౌడ్**

**హైదరాబాద్,విశాల భారతి :** సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో 10 ఏండ్ల కాలంలో కనివిని ఎరగని రీతిలో ప్రారంభించిన అభివృద్ధి పనులన్నీ సాఫీగా కొనసాగేందుకు తనకు ఎమ్మెల్యేగా మరోసారి అవకాశం కల్పించాలని సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ కోరారు. ఎన్నికల ప్రచార పాదయాత్రలో భాగంగా శుక్రవారం మెట్టుగూడ డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ రాసూరి సునీత, యూత్ నాయకుడు రామేశ్వర్ గౌడ్ తో కలిసి పద్మారావు గౌడ్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా చింత బాయిలోని అబ్దుల్ ఫయాజ్ ఎండి నయీమ్, ఏఆర్ క్యాటరర్స్ నివాసానికి వెళ్ళిన పద్మారావు గౌడ్ ను వారు ఘనంగా సత్కరించారు. అనంతరం పద్మారావు గౌడ్ మాట్లాడుతూ పేదలకు భారం కాకుండా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు తాము వ్యక్తిగతంగా నిరంతరం తన వంతు సేవలను ప్రజలకు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత మహమ్మద్ జావిద్ హుస్సేన్, సయ్యద్ దుబ్బెరుద్దీన్, తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.







# కెసిఆర్ కుటుంబం రాష్ట్రంను దోపిడీ చేసింది

- హామీలను నిలబెట్టుకోలేని మల్లారెడ్డి
- ఎంపీగా నువ్వు ఉన్నప్పుడు ఏం అభివృద్ధి చేశావు
- తెలంగాణ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి
- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడ్చల్,విశాలభారతి:** మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ గోసాయిగూడ , రావలకోల్ , సోమారం మరియు ఏల్లంపేట్, డబిల్ పూర్, కొనాయపల్లి, నూతనకల్ పలు గ్రామాల్లో నిర్విరామంగా సాగుతున్న గడప గడపకి కాంగ్రెస్ కార్యక్రమంలో వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గాన్ని కేసీఆర్ గాలికి వదిలేశారని , అభివృద్ధి చేస్తా అని చెప్పిన శంకుస్థాపనలకే పరిమితం చేశారని అన్నారు. హైట్ ఏ ఇబ్బంది శంకుస్థాపన దినం పెట్టి ముఖాన్ని చాట్ చేసిన కేటీఆర్ అని కాంగ్రెస్ అదికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు 100శాతం అమలు చేస్తుంది అని అన్నారు. ఆరు గ్యారెంటీలలో భాగంగా కాంగ్రెస్ మొదటి గ్యారంటీ మహాలక్ష్మిలో భాగంగా మహిళలకు ప్రతి నెలా రూ. 2500. 500కే గ్యాస్ సిలిండర్. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. మరియు కాంగ్రెస్ రెండవ గ్యారంటీలో రైతు భరోసా లో భాగంగా ప్రతి ఏటా రైతులకు మరియు కౌలు రైతులకు ఎకరాకు రూ. 15000. ప్రతి ఏటా భూమి లేని పేదలకు 12000. ప్రతి ఏటా వరి పంటకు రూ.500 బోనస్. మరియు కాంగ్రెస్ మూడవ గ్యారంటీ గృహాజ్యోతిలో భాగంగా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్. మరియు కాంగ్రెస్ నాల్గవ గ్యారంటీ ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా ఇల్లు లేని వారికి ఇంటి స్థలం మరియు ఇల్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు. ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం. మరియు కాంగ్రెస్ ఐదవ గ్యారంటీ యువ వికాసంలో భాగంగా విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్. మరియు కాంగ్రెస్ ఆరవ గ్యారంటీ చేయూతలో భాగంగా రూ. 4000 నెలవారీ పింఛను.రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా వంటి పథకాలను వివరించడం జరిగింది. తెలంగాణాలో ఇక కెసిఅర్ ప్రభుత్వాన్ని మరియు కేంద్రములో బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మేస్థితిలో లేరని అన్నారు. ఈ కెసిఅర్ ప్రభుత్వ దొంగ హామీలకు కాలం చెల్లిందని అన్నారు. ఆదివారం అడ్డం పెట్టుకొని బొక్క అభ్యలకు పాల్పడుతున్న మల్లారెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా పనికిరాడు అని వెంటనే నామినేషన్ తిరిగి తీసుకోవాలని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గానికి నువ్వు మంత్రులు తప్ప రాష్ట్రానికి కావని మల్లారెడ్డిని హేద్దేవా చేసిన తోటకూర జంగయ్య యాదవ్ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ ఇచ్చింది సోని యాగాంధీ అని, ఆమె రుణం తీర్చుకునే అవకాశం ప్రజలకు వచ్చిందని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రకటించిన గ్యారెంటీ స్కీములను వంద రోజులోనే అమలు చేస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రా రెడ్డి , రాష్ట్ర సీనియర్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్, ఎంపీటీసీ కుమార్ యాదవ్, ఆశ సుల్తానా, మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, సంజీవరావు, మునిగొండ శేఖర్, సల్ల వెంకటేష్, అక్రమ్ పాషా, గ్రామ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లిలో కాషాయ జెండా ఎగరవేస్తాం

- దారి పొడవునా బిజెపి పార్టీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ నామినేషన్ దాఖలు ర్యాలీకి ఘన స్వాగతం
- సంపూర్ణ మద్దతు ప్రకటించిన ప్రజలు
- హోరెత్తించిన బ్యాండ్ మేళం, డప్పు దరువులు,పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తల నృత్యాలు
- ఆలయాల్లో పూజలు,దర్గాలో ప్రార్థనలు



**శేరిలింగంపల్లి విశాల భారతి:** పేదల జీవితాల్లో వెలుగులు బిజెపితోనే సాధ్యమని శేరిలింగంపల్లి బిజెపి పార్టీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ అన్నారు.బిజెపి అధికారంలోకి వస్తే పేదల జీవితాలు బాగుపడతాయని అందుకు ప్రతి ఒక్కరు కమలం గుర్తు కు ఓటు వేసి ఘన విజయం చేకూర్చాలని కోరారు. శుక్రవారం బిజెపి పార్టీ నాయకులు,పార్టీ శ్రేణులు, అభిమానులు,కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి మసీద్ బండలోని హనుమాన్ టెంపుల్ లో నామినేషన్ పత్రాలు ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి నేరుగా శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డికి నామినేషన్ పత్రాలను అందించి నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అశేష జనవాహిని నడుమ చేపట్టిన నామినేషన్ ర్యాలీ ఎన్నికలకు ముందే గెలుపు సునాయాసమని తేల్చి చెప్పిందన్నారు.రావన్న వెంట తామున్నామని.. భారీ మెజారిటీతో గెలిపిస్తామన్న ప్రజలు,నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కనిపించిన జనసంద్రం మరింత బలాన్ని చేకూర్చిందని రవికుమార్ యాదవ్ అన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మారబోయిన బిక్షపతి యాదవ్, బిజెపి గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వైభవంగా విగ్రహ, ధ్వజస్తంభం ప్రతిష్టాపన

**షాద్ నగర్,విశాలభారతి:** కేశంపేట మండలపరిధిలోని లేమామిడి గ్రామంలో శ్రీ సీతారామ, లక్ష్మణ,మహా గణపతి, పోచమ్మ,బొడ్రాయి పునః ప్రతిష్ట,ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.గత మూడు రోజులు గా నిర్వహిస్తున్న ప్రతిష్టాపన కార్యక్రమాలు శుక్రవారంతో ముగిసాయి.పండితులు సుధాకర శర్మ,లేమామిడి అయ్యగారు,శిష్యబృందం ఆధ్వర్యంలో హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు. పూర్ణాహుతి, శాంతికళ్యాణం అనంతరం భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు. గ్రామస్తుల సహకారంతో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ గోగు వెంకట్ నారాయణ రెడ్డి,గ్రామ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ అంజిరెడ్డి,ఎంపీటీసీ లక్ష్మమ్మ లక్ష్మయ్య, గ్రామస్థులు లక్ష్మయ్య,మన్మధ రెడ్డి,జాంగిర్,జగత్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,శ్రీరాములు,శేఖర్ అయ్యగారు, కరుణాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సురేష్, చిరంజీవి ,ఫణికుమార్, భక్తులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి

- రాజా బొల్లారం తండా గ్రామ కోఆప్షన్ సభ్యులు రవి నాయక్
- సంక్షేమ పథకాలే పార్టీకి విజయాన్ని కట్టబెడతాయి



**మేడ్చల్,విశాలభారతి:** మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామంలో ప్రచారంలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని, ఎల్లంపేట్ గ్రామ ఉప సర్పంచ్ గోప గణేష్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు గురించి వివరించారు. కేసీఆర్ సర్కార్ అమలు చేసిన రైతుబంధు, రైతుబీమా, పెన్షన్లు, కేసీఆర్‌కిట్ వంటి సంక్షేమ పథకాలు ప్రజల మన్ననలు పొందాయన్నారు. అలాగే కేసీఆర్, కేటీఆర్, సహకారంతో మేడ్చల్ నియోజకవర్గాన్ని మంత్రి మల్లారెడ్డి అభివృద్ధి చేశారని కొనియాడారు. కాంగ్రెస్ నేతలు ఇస్తున్న మోసపూరిత హామీలను నమ్మొద్దని సూచించారు. మరోసారి మంత్రి మల్లారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు.






# భూగర్భజలాలు సంరక్షణ బాధ్యత అందరిది

- **జి.క్రిష్ణ మూర్తి**
- **విద్యార్థులు భూగర్భ జలాలపై పరిశోధనలు చేయాలి.**
- **ప్రో.గుండా ప్రభాకర్**
- **భూగర్భజలాలు సంరక్షణ, వినియోగంపై శిక్షణ తరగతుల విజయవంతం.**

**సికింద్రాబాద్,విశాలభారతి:** భూగర్భ జలాల సంరక్షణ బాధ్యత విద్యార్థులపై ఉందని, భూగర్భజలాలు వినియోగం సంరక్షణ కోసం విద్యార్థులు గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని CGWB సౌత్ రీజియన్ హైదరాబాద్ రీజినల్ డెరైక్టర్ జి.క్రిష్ణ మూర్తి కోరారు. శుక్రవారం ఓయూ సైన్సు కళాశాల జియాలజీ విభాగం ( భూగర్భ శాస్త్రం ) మరియు సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ సౌత్ రీజినల్, హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో భూగర్భ శాస్త్ర సెమినార్ హాల్లో " భూగర్భ జలాల సమస్యలు తెలంగాణ రాష్ట్రం లో వాటి మేనేజ్మెంట్ " అనే అంశంపై పీహెచ్డీ ,యంఎస్సి విద్యార్థులకు రెండు రోజుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలో రానురాను వర్షపాతం తగ్గిపోతున్న క్రమంలో భూగర్భజలాలు వినియోగం పెరిగి పోతున్న క్రమంలో భూగర్భజలాలు తగ్గి పోతున్నాయి అని అన్నారు.అవసరానికి మించి భూగర్భజలాలు వినియోగించాకుండా పొదుపు గా వినియోగించు కోవాలని సూచించారు. దానికి విద్యార్థుల యొక్క కృషి ఎంతో ఉందన్నారు. మరోవైపు తమ సంస్థ చేస్తున్న సేవాలు పరిశోధనలు విచారించారు. భూగర్భజలాల సంరక్షణ కోసం కృషి చేసే విద్యార్థులకు,సంస్థలకు తమ సహకారం ఉంటుందన్నారు. నూతన భూగర్భజలాలు నియమ నిబంధనలను వివరించారు.

**భూగర్భజలాలపై పరిశోధనలు హెడ్ ప్రో.ప్రభాకర్**

భూగర్భ శాస్త్ర ఓయూ విభాగం హెడ్ ప్రో.గుండా.ప్రభాకర్ మాట్లాడుతూ. జీవితంలో ప్రతి ఒక్కరికి భూగర్భజలాలు ఎలా ఎంత వరకు ఉపయోగ పడుతున్నాయో వివరించారు. తాగునీరు నుండి వ్యవసాయానికి ప్రాధాన్యం ఉందని దీనికి నీరే ప్రధానం అన్నారు. తమ విభాగం లో భూగర్భజలాలు పెంపు మరియు సంరక్షణ కోసం చేస్తున్న కృషి, పరిశోధనలు వివరించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నా విద్యార్థులకు సర్టిఫికేట్స్ అందజేశారు. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ ప్రతినిధులు డా.యం.సుదీర్ కుమార్, శ్రీమతి విఆర్.రాణి, ప్రసంగించారు. కార్యక్రమంలో డీన్ ప్రో.కరుణ సాగర్, ప్రో.ఐ.పాండురంగా రెడ్డి, మాధవ్, మధు సూధన్, సత్యకుమార్, రాఘవేంద్ర, డా.లింగం, డా.రాజేంద్రప్రసాద్, డా.ఆర్.జానయ్య, పీజీ, పీహెచ్డీ విద్యార్థులు, ఉద్యోగులు, భూగర్భజలాలు నిపుణులు పాల్గొన్నారు.

# జీవన ప్రగతికి అభిరుచులు తోడైతే జీవితం సుఖమయం





- **ఉజ్వలభవిష్యత్తు కై నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**

**శేరిలింగంపల్లి విశాల భారతి :** నేటి పోటీ ప్రపంచంలో ఎలా స్థిరపడాలని సతమతమవుతూ,సందిగ్ధంలో జీవిస్తున్న 10వ తరగతి విద్యార్థులకు,కూకట్ పల్లి, బీరంగూడ జోన్ నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం, ఎజీఎం వేణు గోపాల్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం మదినగుడలోని కినార గ్రాండ్ హోటల్ లో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సదస్సు కు ముఖ్య నారాయణ స్కూల్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ హెడ్ ముఖ్య అతిథిగా విజయ్ టెక్కి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్య ప్రణాళిక ఎలా ఉండాలి,10వ తరగతి తర్వాత ఎలాంటి విద్యను అభ్యసించాలి,ఎక్కువ అవకాశాలు ఏ విభాగంలో ఉంటాయి,ఏది సులభం,ఏది కష్టతరం,జీవితంలో ఎప్పుడు ఉన్నతమైన స్థాయిలో స్థిరపడి, సఫలీకృతం అవ్వగలం,అనే అంశాల గురించి విద్యార్థులకు చాలా స్పష్టంగా వివరించారు. అనంతరం ఏజిఎం వేణుగోపాల్ మాట్లాడుతూ"విద్యార్థుల జీవన ప్రగతికి వారి



అభిరుచులు తోడైతే జీవితం సుఖమయం"అవుతుందన్నారు."ఉన్నత విలువలతో కూడిన విజ్ఞానవంతమైన సమాజం" కావాలంటే విద్యార్థులు వేసే ప్రతి అడుగు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు.తల్లిదండ్రుల, విద్యార్థుల సందేహాలకు, ప్రశ్నలకు పాఠశాల ప్రధాన అధ్యాపక బృందం స్పష్టతను సమాధానాలను అందించింది. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ ఏజిఎం కూకట్పల్లి జోన్ , విజయ్ టెక్కి,కోర్ డీన్స్, ప్రిన్సిపల్స్,రీజినల్ ఇంచార్జీలు, ఏవోలు, సాఫ్ట్ స్కిల్స్ బృందం,, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటీఎం సేవలను సద్వినియం చేసుకోండి



**షాద్ నగర్ ,విశాలభారతి:** ఖాతాదారులు, మండల ప్రజలు కెనరా బ్యాంక్ ఏటీఎం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కేశంపేట గ్రామ సర్పంచ్ వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీఎం కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటీఎం సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారిని దృష్టిలో పెట్టుకుని ఏటీఎం కేంద్రాన్ని ప్రారంభించినందుకు బ్యాంక్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నచిన్న లావాదేవీలకు బ్యాంకుకు వెళ్లకుండా ఏటీఎం కేంద్రంలో 50 వేల రూపాయల వరకు డిపాజిట్, విత్ డ్రా చేసుకోవచ్చని చీఫ్ మేనేజర్ విజయకుమార్ వినియోగదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది శ్రీహరి, వీరేష్ వినియోగదారులు రమేష్ గౌడ్, శ్రీనివాసులు గుప్తా, మాధవరెడ్డి, మంచ వెంకటయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.



# పటాన్ చెరు ఆర్వో కార్యాలయం వద్ద ఉద్రిక్తత

- **ఇరువర్గాల కార్యకర్తల హోరాహోరీ నినాదాలు**
- **జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్**

పటాన్ చెరువిశాలభారతి: పటాన్ చెరు ఆర్వో కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తరపున కాట శ్రీనివాస్ గౌడ్, బీఎస్పీ పార్టీ తరపున నీలం మధు ముదిరాజ్ నామినేషన్ దాఖలు చేయడానికి వచ్చారు. నామినేషన్ వేసేందుకు ఇద్దరూ ఒకేసారి నామినేషన్ కేంద్రం వద్దకు రావడంతో ఆర్వో కార్యాలయం ఎదుట ఉన్న జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఇరు పార్టీల కార్యకర్తలు నినాదాలు చేస్తూ జాతీయ రహదారిపైనే బైఠాయించారు. ఇరు పార్టీల కార్యకర్తలు చేసిన హోరాహోరీ నినాదాల క్రమంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పటాన్ చెరు డీఎస్పీ పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఆర్వో కేంద్రంలోకి చొచ్చుకుని వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు బారికేడ్లతో వారిని అడ్డకున్నారు. అనంతరం ఇరువురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసి వెళ్లిపోయారు.



# బిఆర్ఎస్ కి రాజీనామా కాంగ్రెస్‌లో చేరిక

**మాజీ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక**

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల మండలం వనిపాకల గ్రామంలోనీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒక్కొక్కరు కాంగ్రెస్ లో చేరుతున్నారు. తాజాగా నాయకులు మేడి నర్సింహ, వార్డు మెంబర్ బోడ్డుపల్లి రమేష్, మేడి రవి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, అక్కెనపల్లి అనిల్ (బిజెపి బూత్ అధ్యక్షుడు). మేడి అంజి, మామిడి శంకర్ గారు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని మానిఫెస్టో లో ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ కి ఓటి వేసెల కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, బట్టు ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ దాఖలు చేసిన కోట నీలిమ

**రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే జోస్యం**

**సనత్ నగర్,విశాలభారతి:** సనత్ నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన డాక్టర్ నీలిమ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. అంగులు ఆర్భాటలకు సాదా సీదాగా కొద్దిమంది నాయకులతో కలిసి సికింద్రాబాద్ జిహెచ్ఎంసి కార్యాలయం లో రిటర్నింగ్ ఆఫీసర్ కి నామినేషన్ సమర్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వేవ్ కొనసాగుతుందని.రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్సే అని ఈ సందర్భంగా జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన బీఆర్ఎస్ ప్రజలను నమ్మించి మోసం చేసిందని ఈ సందర్భంగా వివరించారు. ఈసారి ఎన్నికల్లో తాను విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు తనకు పట్టం కట్టి చట్టసభలకు పంపిస్తే సనత్ నగర్ నియోజకవర్గం ఆదర్శ నియోజకవర్గంగా తీర్చేదిద్దుతా అని ఆమె ఈ సందర్భంగా వివరించారు.



## కంటోన్మెంట్ బిజెపి లో సంతృప్తి

- **రెబల్ గా నామినేషన్ వేసిన రజిని**
- **అసంతృప్తిలో స్థానిక నేతలు, శ్రీ గణేష్ కు సహకరించాం**

**సికింద్రాబాద్ కంటోన్మెంట్, విశాలభారతి:** కంటోన్మెంట్ బోర్డులో సీనియర్ నాయకురాలు రజిని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సుదీర్ఘ కాలం పాటు పార్టీ కోసం పని చేసిన తనకు టికెట్ ఇవ్వకుండా అన్యాయం చేశారని ఆరోపించారు. బిజెపి పార్టీ టికెట్ను అనూహ్యంగా మార్చి అర్ధరాత్రి పార్టీలో సభ్యత్వం లేని అభ్యర్థికి కేటాయించడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు.పార్టీ తనకు అన్యాయం చేసిందని రాష్ట నాయకులు మొండి చేయి చూపారని చెప్పేసి ఆమె ఆరోపించారు. అర్ధరాత్రి కంటోన్మెంట్ బిజెపి రాజకీయాల్లో అనూహ్య మార్పు చోటు చేసుకోవడంతో తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. 35 ఏళ్లుగా కష్టపడి పార్టీ కోసం పనిచేసిన తమకు నేతలు తమకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఊసరవెల్లి లాగా రాత్రికి రాత్రి పార్టీ కండువాలు మార్చిన నేతకు ఏ విధంగా టికెట్ ఇస్తారని ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించారు? పార్టీ సిద్ధాంతాలకు లోబడి పార్టీ కా క్యాడర్ను కాపాడుకుంటూ ప్రజల్లో నిలిచిన తమకు ఇంతటి పరా భావం ఎదురవడం ఏం చేయాలో తెలియక కుమిలి పోయారు. చేసేదేమి లేక బిజెపి రెబల్గా నామినేషన్ దాఖలు చేసి నేరుగా పార్టీ కార్యాలను చేరుకొని అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిలదీసేందుకు ప్రయత్నం చేయగా ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో బిజెపి రెబల్గా ఎన్నికల్లో పోటీ చేసేందుకు రజిని సిద్ధమయ్యారు. నియోజకవర్గంలో కొందరు వార్డు స్థాయి నేతలు కూడా బరిలో నిలిచిన అభ్యర్థి శ్రీ గణేష్ కు మేము సహకరించము అని చెప్పి స్పష్టం చేశారు. ఇంతటి ఘోరాన్ని ఈ పాపాన్ని మా కన్నులతో చూడలేము అని చెప్పేసి వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు నాయకులు కావాలని చెప్పి ఇంతటి దారుణానికి పాల్పడ్డారని ఆరోపించారు. అయినా పార్టీ పైన అభిమానంతో పార్టీలో కొనసాగుతాము తప్ప ఈ ఎన్నికల్లో అభ్యర్థి కి సహకరించేది లేదని తేల్చి చెప్పారు.

## కుత్బుల్లాపూర్ లో కూన శ్రీశైలంగౌడ్ కు జననీరాజనం







**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థిగా కూన శ్రీశైలం గౌడ్ నామినేషన్ కార్యక్రమం గ్రాండ్ గా ముగిసింది. నామినేషన్ కార్యక్రమంకి నలుమూలల నుండి పెద్ద ఎత్తున వేలాదిగా ప్రజలు తరలి రావడంతో జన సందోహం నెలకుంది..

బిజెపి అభ్యర్థికి జనం అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు.పది వేల బైక్ లతో భారీ ర్యాలీగా చేపట్టిన బీజేపీ శ్రేణులతో దారులన్నీ కమలం పువ్వుతో వికసించాయి. నామినేషన్ వేసేందుకు బయలుదేరిన కూనకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. నేను పదవులు ఉన్నా.. లేకున్నా ఎప్పుడు మీకు అందుబాటులోనే షాపూర్ నగర్ బస్తీ లోనే ఉంటా..కుత్బుల్లాపూర్ ప్రజలారా..నాకు అవకాశం ఇస్తే.. మీకు సేవ చేసి రుణం తీర్చుకుంటాని,నాకు పవన్ కళ్యాణ్ అండ ఉంది, జనసైనుకుల బలం ఉంది, దీనితో కొండంత బలం పెరిగిందని ధీమా వ్యక్తం చేశారు. HMT రోడ్డులో పోలీసులు శ్రీశైలం గౌడ్ ర్యాలీని అడ్డుకోవడంతో, బిజెపి నేతలకు పోలీసులకు వాగ్వాదం జరిగింది. కూన శ్రీశైలం గౌడ్ తో పాటు మరికొంతమందిని అనుమతించడంతో సద్దుమణిగింది. మరోవైపు బీఆర్ఎస్ కాంగ్రెస్ల పైన ఆయన ధ్వజమెత్తారు టిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు ఒకటే అని ఈ సందర్భంగా అభివర్ణించారు. కుత్బుల్లాపూర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసి అనంతరం రోడ్డు షో లో పాల్గొన్నారు.టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చౌడా శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్ లు కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న కర్ణాటక మాజీ ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సుధాకర్, కర్ణాటక చిక్బల్లాపూర్ ఎమ్మెల్యే రామచంద్ర గౌడ, బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి లు పాల్గొన్నారు.

## కేపీ వివేకానందని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం

**బిఆర్ టీయు అనుబంధ సంఘాల నాయకులు.**

**కుత్బుల్లాపూర్,విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ బి.ఆర్.టీ.యు అధ్యక్షులు ఇస్మాయిల్ మరియు జనరల్ సెక్రటరీ సత్యం ప్రసాద్ ఆధ్వర్యంలో బి.ఆర్.టీ.యు అనుబంధ సంఘాల సమావేశం నిర్వహించారు ముక్యఅతిదిగా బి.ఆర్.టీ.యు రాష్ట్ర అధ్యక్షులు రామ్ బాబు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే పేదలకు, కార్మికులకు అన్ని సదుపాయాలు కల్పిస్తుంన్నదన్నారు. విద్య, ఆరోగ్యం పేదవారికి దగ్గర చేసిందని, పేద పిల్లలకు అల్పాహారం ప్రభుత్వ స్కూల్లో ఏర్పాటు చేయటం, ఎన్నో సంక్షేమ పథకాలు కెసిఆర్ అమలు చేశారని అన్నారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద కార్మికుల క్షేమం కోరే వ్యక్తి అని, కార్మికులకు ఎల్ ఓ సి, సీఎం రిలీఫ్ ఫండ్ లు కార్యకర్తల కుటుంబాలకు అందజేశారన్నారు. ఎమ్మెల్యే కే.పీ వివేకానందని భారీ మెజారిటీతో హ్యాట్రిక్ విజయంతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.టీ.యు మేడ్చల్ జిల్లా ప్రెసిడెంట్ ప్రభాకర్, జనరల్ సెక్రెటరీ ప్రదీప్ తదితరుల పాల్గొన్నారు.




## బీజేపీ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్

**కుత్బుల్లాపూర్ ,విశాలభారతి:** కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ నిర్వహించిన నామినేషన్ ర్యాలీలో, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్ షాపూర్ నగర్ వద్ద కూన శ్రీశైలం గౌడ్ సుమారు 2000 మందితో ఘన స్వాగతం పలికి, బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. వారితో పాటు మరికొంతమందికి శ్రీశైలం గౌడ్, కర్ణాటక మాజీ మంత్రి సుధాకర్, కర్ణాటక ఎమ్మెల్యే రామచంద్ర గౌడ్, బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మల్లారెడ్డి తో కలిసి కాషాయ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

